# బాల్యవివాహాలు అరికట్టాలి

రేపల్లె, న్యూస్‌లైన్: బాల్యవివాహాలను అరికట్టాలని డీహెచ్ఐ సంస్థ ప్రతినిధి హిమబాల తెలిపారు. స్థానిక ఎంసీఏ హాలులో జి.పద్మ-మురళీ ఆర్థిక సాయంతో బుధవారం తల్లితండ్రులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా హిమబాల మాట్లాడుతూ బాలురతో సమానంగా బాలికలను ఉన్నత చదువులు చదివించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో బాలికలను పదో తరగతితో మాన్పించి వివాహాలు చేస్తున్నార ని పేర్కొన్నారు. దీనివల్ల బాలికలు మానసికంగా, శారీరకంగా ఎదగలేకపోతున్నారని తెలిపారు. వివాహాల అనంతరం తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. 21 ఏళ్ల తర్వాతే పెళ్లి చేస్తే పరిపక్వత ఉంటుందన్నారు. బాలికలను ఉన్నత చదువుల వైపు మళ్లిస్తేనే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. తల్లితండ్రులు పిల్లల పెంపకంలో వివక్ష చూపకూడదన్నారు.




**మాట్లాడుతున్న హిమబాల, పక్కన డాక్టర్ ప్రకాశరావు, విజయేంద్ర తదితరులు**

ఆడపిల్లల అభివృద్ధికి పటిష్టమైన పునాదులు అవసరమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంసీఏ ఉపాధ్యక్షుడు డాక్టర్ వేజళ్ల ప్రకాశరావు, ప్రబల సుబ్రహ్మణ్యం, వల్లీసులోచన, విజయేంద్ర తదిరులు పాల్గొన్నారు.